[2010] 4 SCR 325

M/s. మారుతి క్లీన్ కోల్ & పవర్స్ లిమిటెడ్

వర్సెస్

అలోక్ నిగమ్ మరియు మరొకరు

(SLP(C) నెం.20238/2006 లో)

(ఇంటర్లోక్యుటరీ అప్లికేషన్ నెం.3/2009)

మార్చి 31, 2010

[న్యాయమూర్తులు: శ్రీ బాలకృష్ణన్, ప్రధాన న్యాయమూర్తి,

శ్రీ J.M. పంచల్ మరియు డా. B.S. చౌహాన్]

*మధ్యంతర ఉత్తర్వులు:*

*మధ్యంతర దరఖాస్తు – పిటిషనర్ తరపున అనుసంధానము చేయబడిన బొగ్గులో వ్యర్థములను తొలగించే టెక్నాలజి ద్వారా మరియు ఇతర వినియోగదారుల సూచనలు/అభ్యర్థనల మేరకు బొగ్గు రవాణా చేయుటకు పరిమితులు/అప్పగింత ఉత్తరువులు జారీ చేయుటకై దక్షిణ తూర్పు బొగ్గు ఫీల్డ్ లిమిటెడ్ (SECL) కు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయుట - అనుమతించబడింది – మధ్యంతర ఉపశమనము అనునది ఉన్నత న్యాయస్థాన విచారణలో వున్న యాజమాన్య హక్కును గురించిన వ్యాజ్యము యొక్క అంతిమ తీర్పునకు లోబడి వుంటుంది అని స్పష్టము చేయడమైనది – ఒకవేళ యాజమాన్య హక్కుకు సంబంధించిన అంశము SECL కు అనుకూలముగా నిర్ణయింపబడినట్లయితే, తనకు నచ్చినట్లుగా అట్టి భూమిని పిటిషనర్ కౌలుకు ఇచ్చుటగాని లేదా చట్ట ప్రకారము వేరే చర్యలు తీసుకొనవచ్చును – బొగ్గు – బొగ్గులో వ్యర్థములను తొలగించే టెక్నాలజి.*

రాష్ట్ర ప్రభుత్వము, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ ద్వారా, 99 సంవత్సరములకు 5.12.2002 నాడు పిటిషనర్-కంపనీకి, బొగ్గులో వ్యర్థములను తొలగించే టెక్నాలజి పరిశ్రమను స్థాపించుటకు భూములు కౌలుకు ఇచ్చింది. తదుపరి, దక్షిణ తూర్పు బొగ్గు ఫీల్డ్ లిమిటెడ్ (SECL) అట్టి భూమి తనదని యాజమాన్య హక్కును ప్రతిపాదిస్తూ ఒక దావాను దాఖలు చేసింది. పిటిషనర్, అట్లు కేటాయించబడిన భూమి, అటవీ భూమి అని బొగ్గులో వ్యర్థములను తొలగించే టెక్నాలజి పరిశ్రమను స్థాపించకుండా నిలుపదల చేయమని ఉన్నత న్యాయస్థానములో రిట్ పిటిషన్ కూడా

దాఖలు చేయబడింది. ఉన్నత న్యాయస్థానము, ఆ రిట్ పిటిషన్ నందు, పిటిషనర్ ను భవనములను నిర్మించుట కొనసాగించమని మధ్యంతర ఉత్తరువును జారీచేసింది, కానీ అందు యంత్రములను స్థాపించుట నిరోధించింది. అప్పీలు దాఖలు చేయుటకై, ప్రత్యేక అనుమతి కొరకు సర్వోన్నత న్యాయస్థానము నందు దాఖలు చేసిన పిటిషన్ నందు, నిర్మాణమును నిలుపు చేయుటకై జారీ చేయబడిన మధ్యంతర ఉత్తరువులను నిలిపివేసింది. అప్పటికే, పిటిషనర్ యంత్రములను స్థాపించి, మరియు బొగ్గులో వ్యర్థములను తొలగించే టెక్నాలజిని స్థాపించుట వలన, బొగ్గు సరఫరా లేనందువలన, పిటిషనర్, బొగ్గులో వ్యర్థములను తొలగించే టెక్నాలజి పరిశ్రమకు SECL ను బొగ్గు సరాఫరా చేయుటకు కావలసిన పరిమితులను/అప్పగింత ఉత్తరువులు జారీ చేయుటకు, పిటిషనర్ ప్రస్తుత దరఖాస్తును దాఖలు చేసినాడు.

అట్టి దరఖాస్తును పాక్షికంగా ఆమోదిస్తూ, ఈ న్యాయస్థాము

నిర్ణయం: 1. నిర్మించబడిన భవనము, అందు స్టాపించబడిన యంత్రములు చాలా కాలము నుండి ఉపయోగించకపోవుట చేత పిటిషనర్-కంపనీకి ఆర్థికంగా గొప్ప నష్టము కలిగింది. సందర్భోచితంగా, ఇక్కడ గమనించవలసిందేమంటే, పిటిషనర్ బొగ్గులో వ్యర్థములను తొలగించే టెక్నాలజి పరిశ్రమను పిటిషనర్ ని నడిపించకుండా ఉంచమని యెట్టి ఉత్తరువులు లేవు. పిటిషనర్ తాను బొగ్గులో వ్యర్థములను తొలగించే పరిశ్రమను నడుపుటకు, అన్ని అవసరమైన అనుమతులు, పర్యావరణ శాఖ, విద్యుత్ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, కర్మాగారముల చట్టము ప్రకారము అనుమతి పొందినానని నొక్కి చెప్పిన దానియందు ఎట్టి వివాదము లేదు. [పేరా 8][333-B-C]

2. పిటిషనర్ చే జత చేయబడిన మరియు ఇతర వినియోగదారుల తరఫున, వారి యొక్క సూచనలు/అభ్యర్థనలు అనుసరించి, పిటిషనర్ యొక్క బొగ్గులో వ్యర్థములను తొలగించే పరిశ్రమకు బొగ్గు సరఫరా చేయుటకు రవాణా పరిమితులు/అప్పగింత ఉత్తరువులు జారీ చేయుటకు M/s.SECL ని ఆజ్ఞాపించటమైనది. ఈ మధ్యంతర ఉపశమనము ఉన్నత న్యాయస్థానము నందు విచారణలో వున్న సివిల్ సూట్ నెం.1-A/2008 యొక్క అంతిమ నిర్ణయమునకు లోబడి వుంటుందని స్పష్టము చేయనైనది. ఒకవేళ విచారణలో వున్న హక్కుకు సంబందించిన వాదనాంశము M/s. SECL కు అనుకూలముగా నిర్ణయించినట్లయితే, ఆ కంపనీకి ఇష్టమైనట్లయితే, ఆ భూమిని పిటిషనర్ కంపనీకి కౌలుకు ఇవ్వవచ్చును లేదా, ఆ భూమికి సంబంధించిన యితర చర్యలు చట్ట ప్రకారముగా తీసుకొనవచ్చును. [పేరా 9][333-E, F]

*టి.ఎన్. గొడవర్మన్ తిరుముల్పాడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & అదర్స్ (2006) 5 ఎస్‌సిసి 28 ఉదహరించబడింది.*

కేసు లా సూచన:

(2006) 5 SCC 28 ఉదహరించబడింది పేరా-2

సివిలు అప్పీలు అధికార పరిధి: ప్రత్యేక అనుమతి పిటిషన్ (సివిలు) నెం.20238/2006.

లో

మధ్యంతర దరఖాస్తు నెం.3/2009.

ఛత్తీస్గర్ ఉన్నత న్యాయస్థానము, బిలాస్పూర్ యొక్క రిట్ పిటిషన్ (సి).నెం.1264/2003 నందు 9-5-2003 నాడు వెలువరించిన తీర్పు మరియు ఉత్తరువుల నుండి.

శ్రీ ముకుల్ రోహ్తగి, శ్రీ రంజిత్ కుమార్, శ్రీ వికాస్ సింగ్, శ్రీ అజిత్ కుమార్ సింహ, శ్రీ సౌరవ్ కిర్పాల్, శ్రీ అయూష్ అగర్వాల్ (శ్రీ సురేశ్ ఎ. ష్రాఫ్ & కో. తరపున), శ్రీ అనురాగ్ శర్మ, శ్రీ సంజీవ్ కే.భారద్వాజ్ (శ్రీ ఆర్.సి. కౌశిక్ కొరకు), శ్రీ అంభోజ్ కుమార్ సింహా, శ్రీ అశ్వర్య సింహా, శ్రీ శ్వేతభ్ సింహా, హాజరైన కక్షిదారుల తరపున.

న్యాయస్థానము యొక్క తీర్పు న్యాయమూర్తి శ్రీ **J.M. పంచల్** చే వెలువరించబడింది.

1. ఛత్తీస్గర్ రాష్ట్ర పరిశ్రమల అభివృది కంపనీ (CSIDC సంక్షిప్తంగా), మారుతి క్లీన్ కోల్ & పవర్ లిమిటెడ్ కు చతీస్గర్హ్ రాష్ట్రము, రతిజ గ్రామం, కోర్బా జిల్లా యందలి ఖస్రా నెం.850/30, 850/24, 850/31, 850/28, 850/27 మరియు 850/32 నందు కౌలుకు యివ్వబడిని భూమి నందు, 10 MTY సామర్థ్యము గల ఒక బొగ్గులో వ్యర్ధములను తొలగించే యంత్రమును స్థాపించింది. ఈ కంపెనీ పైన చూపబడిన మధ్యంతర దరఖాస్తు ద్వారా M/s. దక్షిణ తూర్పు కోల్ ఫీల్డ్ లిమిటెడ్ ("SECL" సంక్షిప్తంగా) ను వెంటనే బొగ్గు సరఫరా ఆరంభించమని నిర్దేషించమని తన యొక్క బొగ్గులో వ్యర్ధములను తొలగించే యంత్రమును ద్వారా రవాణా పరిమితులు/అప్పగింత ఉత్తరువులు, తనకు జతకూడిన మరియు ఇతర వినియోగదారుల సూచనలు/అభ్యర్ధనల ప్రకారము అందరూ ఆ బొగ్గును వినియోగదారులకు/కొనుగోలుదారులకు జారీ చేయమని, నిర్దేశించమని కోరినాడు.

2. పిటిషనర్ చేసిన ప్రార్ధన మరియు పరిధి మరియు విస్తృతిని అర్ధము చేసుకొనుటకు, కొన్ని సంబంధిత వాస్తవములను గమనించుట అవసరమై వున్నది. M/s. మారుతి క్లీన్ కోల్ & పవర్ లిమిటెడ్ కంపెనీ చట్టము నందలి నియమముల ప్రకారము నమోదు చేయబడినది. ఇది సంవత్సరానికి 10 టన్నుల సామర్థ్యము గల బొగ్గు శుద్ధిచేయు కర్మాగారమును నెలకొల్పుటకు నవగాం ఖుర్ద్ ఊరు (ఇప్పుడు రతిజ), కోర్బా జిల్లా యందు 15 హెక్టార్స్ (37.91 ఎకరములు) (సంక్షిప్తంగా "భూమి") భూమిని బొగ్గు శుద్ధిచేయు కర్మాగారము స్థాపించుటకు దానికి కేటాయించవలసిందిగా దరఖాస్తు చేసింది. ఇట్లు హక్కుగా కోరబడిన భూమి, అక్కడ అప్పటికే స్టాపించబడిన రెండు బొగ్గు వాషరీలో వ్యర్ధములను తొలగించే పరిశ్రమలు – అందు ఒకటి ST-CLI చేత స్థాపించబడింది, దేనిలోనైతే ఆర్యన్ కోల్ బెనిఫిషియేషన్ పివిటి., లిమిటెడ్., 26% పెట్టుబడి కలిగివున్నదో అది మరియు ఇంకొక బొగ్గు వాషరీలో వ్యర్ధములను తొలగించే పరిశ్రమ ఆర్యాన్ కే చెందుతుంది. రాష్ట్రము యొక్క రెవెన్యూ, అటవీ శాఖ మరియు పరిశ్రమల శాఖ చెందిన అధికారులు పిటిషనర్ హక్కుగా కోరిన భూమిని క్షుణ్ణంగా పరిశీలించినారు. పిటీటిషనర్ హక్కుగా కోరిన భూమి, అటవీ భూమి కాదని, పర్యావరణ చట్టమునకు సంబంధించిన అవసరములను పాటించిన అనంతరము, అధికారులు ప్రభుత్వమునకు అట్టి భూమిని పిటిషనర్ కి కేటాయించమని సిఫారసు చేసినారు. అట్టి సిఫారసు ప్రకారము, CSIDC ద్వారా ఛత్తీస్గర్ ప్రభుత్వము పిటిషనర్ కు అనుకూలంగా డిసెంబర్ 5, 2002 నాడు 99 సంవత్సరాల కాలానికి కౌలు దస్తావేజు అమలు చేసింది. పిటిషనర్ బొగ్గులో వ్యర్ధములను తొలగించే పరిశ్రమను స్థాపించు ఉద్దేశ్యమునకు అనుకూలంగా కౌలు దస్తావేజు రాయడము జరిగింది. అట్టి కౌలు దస్తావేజు అనుసారంగా పిటిషనర్ కి భూమి స్వాధీనము చేయుట జరిగింది. తదుపరి, SECL అట్టి భూమి, ప్రభుత్వమునకు చెందదని, ఆ భూమిపై తనకు హక్కు కలదని, అందువలన ప్రభుత్వము పిటిషనర్ కి కౌలుకు యివ్వకుండా ఉండవల్సింది అని ఆరోపించింది.

మార్చ్/ఏప్రిల్, 2003 లో, కేటాయించబడిన భూమి ప్రభుత్వ భూమి కాదని, అది అటవీ శాఖకు చెందుతుందని అందువలన పిటిషనర్ ని బొగ్గులో వ్యర్ధములను తొలగించే పరిశ్రమ స్థాపించకుండా నిలుపుదల చేయమని కోర్టుతూ, శ్రీ బి.ఎల్. వధేర, ఒక సామాజిక స్పృహ కలిగిన పౌరుడు ఛత్తీస్గర్ ఉన్నత న్యాయస్థానము, బిలాస్పుర్ నందు W.P.(C) నెం.1264/2003 దాఖలు చేసినాడు. ఉన్నత న్యాయస్థానము ఏప్రిల్ 24, 2003 నాడు పిటిషనర్ ని, తనకు కేటాయించిన భూమి నందు తిరిగి ఉత్తురువులు జారీ చేయునంతవరకు, చెట్లను నరకవద్దని, భూమిని యధాస్తితి యందు నిర్వహించాలని ఏకపక్ష ఉత్తరువులు జారీ చేసింది. ప్రభుత్వము మరియు SECL మధ్య

హక్కు వివాదముండుట చేత, భారత ప్రభుత్వము, బొగ్గు మంత్రాలయము యొక్క మే 7, 2003 నాటి లేఖ ద్వారా పిటిషనర్ కి రెండు అవకాశములు కల్పించింది. (1) హక్కులకు సంబంధించిన వివాదము పరిష్కరింపబడే వరకు వేచి చూచుట (2) యాజమాన్య హక్కు SECL కు దాఖలు పడిందన్న ఊహాతో, ఆ ఆధారముతో, SECL ను పిటిషనర్ కు భూమి కేటాయించమని కోరటము. ఇంకా ఆ లేఖలో ఏమి చెప్పబడిందంటే, అట్లాంటి సందర్భములో, ఒకవేళ పిటిషనర్ రెండవ అవకాశాన్ని వినియోగించుకొన్నట్లయితే, SECL మరియు కోల్ ఇండియా లిమిటెడ్ ను మంత్రిత్వ శాఖ పిటిషనర్ కి భూమి కౌలుకు ఇచ్చుటకు చర్య తీసుకొమ్మని విజ్ఞప్తి చేయవలెను. మే 5, 2003 నాటి లేఖ, పిటిషనర్ రెండవ అవకాశాన్ని ఎంచుకున్నాడని ముద్రిత సమాచారము తెలుపుతున్నది. పిటిషనర్ నిలుపుదల ఉత్తరువులను రద్దు చేయమని దరఖాస్తు చేసినాడు. ఉన్నత న్యాయస్థానము మే 9, 2003 నాటి ఉత్తరువు ద్వారా, దాని యొక్క అంతకు ముందరి ఉత్తరువులను మార్చి, పిటిషనర్ ను ముఖ్య భవనము నిర్మాణము కొనసాగించమని అనుమతించింది, కానీ యంత్రములను స్థాపించకుండా నిర్బందించింది. ఈ మధ్యలో, SECL బొగ్గు మంత్రిత్వ శాఖకు తన యొక్క జూన్ 27, 2003 నాటి లేఖ ద్వారా, కొన్ని షరతులకు అంటే, ఆ భూమి SECL కు చెందుతున్న వాస్తవము పిటిషనర్ కి సమ్మతమైనట్లయితే, ఆ భూమి పిటిషనర్ కి కౌలుకు ఇచ్చుటకు తనకు ఏమి అభ్యంతరము లేదని తెలిపింది. మే 9, 2003 నాటి ఉత్తరువు ద్వారా ఖిన్నుడైన శ్రీ B.L. వధేర SLP © నెం.22531/2003 దాఖలు చేసినాడు. ఈ న్యాయస్థానము నవంబరు 24, 2003 నాటి ఉత్తరువు ద్వారా తదుపరి నిర్మాణాన్ని నిలిపివేసింది. తదుపరి శ్రీ B.L. వధేర చేత దాఖలు చేయబడిన SLP © నెం.22531/2003, శ్రీ దీపక్ అగర్వాల్ చేత దాఖలు చేయబడిన I.A.నెం.857-858/2008 తో అనుబంధించబడింది. ఈ న్యాయస్థానము తన ఏప్రిల్ 10, 2006 నాటి తీర్పు ద్వారా, శ్రీ దీపక్ అగర్వాల్ ద్వారా దాఖలు చేయబడిన టి.యన్. గొడవర్మన్ తిరుముల్పాడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరులు, వ్యాజ్యము చెడు వుద్దేశ్యముతో దాఖలు చేసిందని కొట్టివేసింది. తదుపరి నిర్మాణాన్ని నిలిపివేసిన మధ్యంతర ఉత్తరువులు ఖాళీ చేయబడినవి. ఈ న్యాయస్థాయనము చేత తీర్పు ప్రకటించబడిన అనంతరము, పిటిషనర్ ఛత్తీస్గఢ్ ఉన్నత న్యాయస్థానము నందు విచారణలో వున్న రిట్ పిటిషన్ ను కొట్టివేయమని పిటిషన్ దాఖలు చేసింది. అట్టి పిటిషన్, సంబంధిత రెండు ఇతర పిటిషన్ లతో పాటు ఆలకించబడి, అందు తీర్పును నిలుపి వుంచింది. ఐతే అట్టి తీర్పు ఉన్నత న్యాయస్థానము చేత ప్రకటింపబడలేదు. అందువలన, పిటిషనర్ ఏప్రిల్ 23, 2003 మరియు మే 9, 2003 నాటి మధ్యంతర ఉత్తర్వులను ఖాళీ చేయమని పిటిషన్ దాఖలు చేసింది. ప్రధానమైన వ్యాజ్యము నందు తీర్పు నిలిపి వుంచుట వలన, రిజిస్ట్రీ వాటిని జాబితాలో చేర్చుటకు తిరస్కరించింది. ఈ లోపు,

పిటిషనర్ ప్రధాన భవన నిర్మాణాన్ని పూర్తి చేసినాడు. ఏర్పాటు చేయవలసిన యంత్ర సామగ్రి కొనుటకు ఇప్పటికే ఆర్డర్ ఇవ్వబడింది.

3. SECL డిసెంబరు 9, 2004 నాడు ఛత్తీస్గర్ రాష్ట్రము మరియు పిటిషనర్ పైన, పిటిషనర్-కంపనీ కు ఛత్తీస్గర్ రాష్ట్రము CSIDC ద్వారా కేటాయించిన భూమి SECL కు చెందినదని మరియు SECL ప్రశ్నించబడిన భూమి యొక్క యజమాని అనియు మరియు అది దాని యొక్క స్వాధీనములో వున్నదని, మిగతా విషయములతో పాటుగా, వాదిస్తూ, సివిల్ దావా నెం.90-A/2004 దాఖలు చేసింది. పిటిషనర్ కి కేటాయించబడిన భూమిని గురుంచి ఎంతో మంది కక్షిదారుల ద్వారా రకరకములైన వ్యాజ్యములు మరియు చర్యలు ప్రారంభించబడినవి బొగ్గు మాత్రలయము డిసెంబర్ 30, 2005 నాటి లేఖ ద్వారా SECL ను మే 7, 2003 నాటి లేఖలోని పారాగ్రాఫ్ -b యందు సూచించిన సలహాలను అమలు పరచమని సలహా ఇచ్చింది. అప్పుడు పిటిషనర్ తన యొక్క జూన్ 14, 2006 నాటి లేఖ ద్వారా SECL ను ఎంత అధిక విలువ/కిరాయను ధరావతుగా చెలించవలసినదో తెలుపమని కోరినాడు. వ్యాజ్యము యొక్క ముద్రిత సమాచారము, బొగ్గు మంత్రిత్వ శాఖ యొక్క సూచనల ప్రకారము కానీ, పిటిషనర్ యొక్క విన్నపమునకు కానీ SECL పిటిషనర్ కి భూమి కౌలుకు ఇచ్చుటకు ఎటువంటి చర్య తీసుకోలేదు. అందువలన, రిట్ పిటిషన్ నెం.1264/2003, ఏదైతే ఛత్తీస్గర్ ఉన్నత న్యాయస్థానము నందు విచారణలో వున్నదో అందలి ఏప్రిల్ 24, 2003 నాటి ఉత్తరువులు, మే 9, 2003 నాడు మార్పు చేసిన దాని యొక్క చట్ట బద్దతను సవాలు చేస్తూ S.L.P.నెం.20238/2006 దాఖలు చేసింది. పైన చూపబడిన ప్రత్యేక అనుమతి పిటిషన్ నందు ఉన్నత న్యాయస్థానము నోటిసును జారీ చేసింది మరియు అట్టి ప్రత్యేక అనుమతి పిటిషన్ విచారణలో వున్నది. అప్పుడు, పిటిషనర్-కంపనీ, ఈ న్యాయస్థానము నందు బదిలీ పిటిషన్ నెం.53/2007, ఈ ఉన్నత న్యాయస్థానము నందలి సంబంధించిన వ్యాజ్యములన్ని, దావా సహ, రిట్ పిటిషన్లు మరియు/లేదా అప్పీళ్ళు అన్నియు ఛత్తీస్గర్ ఉన్నత న్యాయస్థానము, బిలాస్పుర్ నకు బదిలీ చేస్తూ కలిపి వినవలసిందిగా ఆదేశములు జారీ చేయవలసిందని కోరింది. అట్టి బదిలీ పిటిషన్ అనుమతించబడింది. న్యాయస్థానము యొక్క ఆదేశానుసారముగా, సివిల్ దావా నెం.90-A/2004 ను దావా నెం.1-A/2008 గా మార్చబడింది. అట్టి దావా మరియు సంబందిత అన్ని పిటిషన్లు, అప్పీళ్ళు తదితరములు అన్నియు న్యాయ నిర్ణయము కొరకు బిలాస్పుర్ నందలి ఛత్తీస్గర్ ఉన్నత న్యాయస్థానము నందు విచారణలో వున్నవి.

4. ఛత్తీస్గర్ ఉన్నత న్యాయస్థానము నందు కార్యవర్తనములన్నియు విచారణలో వుండగా, ప్రధాన మంత్రి కార్యాలయము తన జూన్ 26, 2007 నాడు బొగ్గు మంత్రిత్వ శాఖ, కార్యదర్శికి, అట్టి

లేఖను ఆమోదిస్తూ SECL కు ఛత్తీస్గర్ ఉన్నత న్యాయస్థానము నందు పిటిషనర్ కి బొగ్గులో వ్యర్థములను తొలగించే పరిశ్రమకు భూమిని కౌలుకు ఇచ్చుటకు అనుమతి కోరుతూ తగిన పిటిషన్ ను దాఖలు చేయమని కోరింది. ఈ ఆదేశముల ప్రకారము బొగ్గు మంత్రాలయము, M/s.కోల్ ఇండియా లిమిటెడ్, ఏదైతే SECL యొక్క మాతృక సంస్థనో, దానికి జూలై 4, 2007 నాటి లేఖ ద్వారా సమర్థత కలిగిన అధికా  యొక్క నిర్ణయము దృష్ట్యా SECL ను దరఖాస్తుదారుని–కంపెనీ కు భూమి కౌలుకు ఇచ్చుటకు తగిన చర్యలు తీసుకోమని తెలిపింది. కాబట్టి, M/s కోల్ ఇండియా లిమిటెడ్., తన జులై 5, 2007 నాటి లేఖ ద్వారా పిటిషనరు–కంపెనీకి అనుకూలముగా కౌలు దస్తావేజును వ్రాయమని అవసరమైన సూచనలను చేసింది. SECL తన జులై 9, 2007 నాటి లేఖ ద్వారా CMPDI యొక్క అధ్యక్షులు–నిర్వాహక సంచాలకులను ఎంత భూమిని కౌలుకు ఇవ్వవలేనో అంచనా వేయమని కోరింది. కోల్ ఇండియా లిమిటెడ్ యొక్క జులై 5, 2007 లేఖ నందు కల ఆదేశముల దృష్ట్యా SECL, జూలై 16, 2007 నాడు బిలాస్పుర్ నందలి ఛత్తీస్గర్ ఉన్నత న్యాయస్థానము నందు, పిటిషనర్–కంపెనీకి అనుకూలముగా కౌలు దస్తావేజు వ్రాయుటకు అనుమతి కోరుతూ రిట్ పిటిషన్ నెం.3094/2007 దాఖలు చేసింది. ఆ పిటిషన్ నందు పిటిషనరు–కంపెనీ బొగ్గు శుద్ధి చేయు పరిశ్రమను స్థాపించుటకు భూమిని కౌలుకు తీసుకొనుటకు అంగీకరించి కౌలు సొమ్మును SECL చెల్లించుటకు ఒప్పుకున్నది. అనంతరము, ఆగస్టు 9, 2007 నాడు, పిటిషనరు–కంపెనీకి అనుకూలముగా కౌలు దస్తావేజు వ్రాయుటకు ముందు, ముందస్తుగా మూడు పూర్వ ప్రమాణాలను రూపొందిస్తూ అదనపు ప్రమాణ పత్రాన్ని దాఖలు చేసింది. ముద్రిత సమాచారము ప్రకారము పిటిషనరు–కంపెనీ అట్టి షరతులకు బద్దులై వుండుటకు సమ్మతించినప్పటికి, పిటిషనరు–కంపెనీ, మరియు SECL మధ్యన కౌలు దస్తావేజులు వ్రాయబడలేదని ముద్రిత సమాచారము (record) చెబుతుంది. SECL దాఖలు చేసిన దావా యందు, ఉన్నత న్యాయస్తానము రెండు పక్షాలను శ్రీ గోపాల్ సుబ్రహ్మణ్యము, అప్పటి భారత దేశపు అదనపు సోలి టర్ జనరల్ ముందు పరిష్కారమునకు సాధ్యమగు పద్దతుల కొరకు హాజరు కమ్మని సూచించింది. కక్షిదారుల మధ్య ఎలాంటి పరిష్కారము జరిగినట్లుగా ముద్రిత సమాచారం సూచించుటలేదు.

5. ప్రస్తుత పిటిషన్ నందు, పిటిషనర్ ఇబ్బంది యేమంటే తాను 100 మిలియన్ టన్నుల బొగ్గును శుభ్రపరచు కర్మాగారము స్థాపించుటకు దాదాపు రూ.100 కోట్లు ఖర్చు చేసిందని తెలిపింది. భవనములు నిర్మించబడినవని, ఖరీదైన యంత్ర సామగ్రి కొనబడి స్టాపితము చేయడము జరిగిందని పిటిషన్ నందు దృవపరచినా . పిటిషనర్ పరిశ్రమ యందు పరిశీలనాత్మక ఉత్పత్తి కూడా రెండు సంవత్సరముల క్రితము చేసినమని, అనుబంధించబడిన మరియు ఇతర

వినియోగదారులు బొగ్గు శుద్ధి చేయు కర్మాగారము నుండి ఖరీదు చేసిన బొగ్గును రవాణా చేయుటకు/అప్పగింత చేయుటకు SECL రవాణా పరిమితులు/అప్పగింత ఉత్తరువులు ఇవ్వనందువలన పిటిషనర్ తన బొగ్గు శుద్ధి చేయు కర్మాగారమును నడుపలేకపోతున్నాడని తెలియచేసింది. పిటిషనర్ ప్రకారము రవాణా పరిమితులు/అప్పగింత ఉత్తరువులు తిరస్కరించుటకు కనబడే కారణమేమంటే, అది ఛత్తీస్గర్ రాష్ట్రము మరియు SECL మధ్య కల యాజమాన్య వివాదము. ఉపయోగించుటకు ముందు బొగ్గును శుద్ధిచేయుట అనునది పర్యావరణమునకు చెందిన ప్రాముఖ్యత కలిగిన లాభాలు వుంటాయని మరియు అది ప్రజాహితమని, బొగ్గు శుద్ధికరణ పరిశ్రమల కొరత వున్నదని అందువలన పిటిషనర్ బొగ్గు శుద్ధి పరిశ్రమను నడిపించుటకు అనుమతిని ఇవ్వవలసిందని హక్కుగా కోరినారు. ఈ పరిస్తితుల దృష్ట్యా, పిటిషనర్, ఈ పిటిషన్ సూచనలో ఇంతకు ముందు కోరిన ఉపశమనమును అనుగ్రహించవలసినదిగా కోరినాడు.

6. దీనిని వ్యతిరేకిస్తూ ప్రతివాదులు ప్రమాణ పత్రమును దాఖలు చేసినారు.

7. న్యాయస్థానము కక్షిదారుల న్యాయవాదులను సుదీర్ఘంగా మరియు వివరంగా ఆలకించింది. ప్రస్తుత దరఖాస్తు నందు మరియు SLP © నెం.20238/2006 నందు భాగంగా మారిన దస్తావేజులను ఈ న్యాయస్తానము పరిశీలించింది.

8. దరఖాస్తును ఆలకించు సమయము నందు, పిటిషనర్ న్యాయవాది, పిటిషనర్ – కంపెనీ ఇట్టి భూమిని SECL కంపెనీ నుండి కౌలుకు తీసుకొని ఆ కంపెనీకి అద్దె చెల్లించుటకు సిద్దముగ వుందని స్పష్టము చేసినాడు. ఇచ్చట అనేక వ్యాజ్యములు ఒక్కటిగా కలుపబడినవని మరియు, రాష్ట్ర ప్రభుత్వము చేత పిటిషనర్ కి కౌలుకు యివ్వబడిన భూమికి సంబంధించిన యజమాన్య హక్కు ప్రశ్నకు సంబంధించిన పౌర దావా నెం.1-A/2008 పరిష్కారమునకు విచారణలో వున్నది. పిటిషనర్, కౌలుకు తీసుకున్న భూమి యందు 10 టన్నుల సామర్ధ్యము గల బొగ్గు శుద్ధి చేయు పరిశ్రమ స్టాపించుటకు రూ.100 కోట్లు ఖర్చు చేసినదని, ఖరీదైన యంత్రములు స్థాపించినరన్న విషయము ప్రతివాదుల చేత చేసి నిరాకరించబడలేదని, పిటిషనర్ ధృవీకరించినాడు. పిటిషనర్ భూమి పైన యజమానపు హక్కును గాని లేదా శుద్ధిపరచుటకు కంపెనీకి వచ్చుచున్న బొగ్గు గని తనది కాదని ధృవీకరించుతున్నాడు. కొనుగోలుదారుల ద్వారా పరిశ్రమకు తేబడిన బొగ్గును పిటిషనర్ శాస్త్రీయ పద్దతి ద్వారా శుద్ధి చేస్తాడు. SECL ఒకసారి అత్యధిక పాటదారునికి బొగ్గును అమ్మిన తరువాత, పాటదారు దాని ఖరీదును చెల్లించిన అనంతరము, అట్టి ఆస్తి కొనుగోలుదారునికి బదలాయించబడుతుంది, కొనుగోలుదా తన ఇష్టమైన రీతిలో, ఒక సాధారణ వ్యక్తి వలే అట్టి

బొగ్గు పరిమాణముతో వ్యవహరించవచ్చును. నిర్మించిన భవనములు మరియు స్థాపించబడిన యంత్రములు చాలా కాలముగా ఉపయోగించకుండా వున్నాయని అందువలన పిటిషనర్–కంపనీ ఆర్థికంగా అధికంగా నష్టపోయింది. నేడు పిటిషనర్ ని బొగ్గు శుద్దిచేయు పరిశ్రమను నడిపించుటను నిర్బందిస్తూ ఎలాంటి ఉత్తరువులు లేవని గమనించాలని తెలిపినాడు. పిటిషనర్ బొగ్గు శుద్ది చేయు పరిశ్రమను నడిపించుటకు అవసరమైన అన్ని అనుమతులు పర్యావరణ మంత్రిత్వ శాఖ, విద్యుత్ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, పరిశ్రమల శాఖ అనుమతి కలిగి వున్నదని, పిటిషనర్ ధృవపరచిన విషయము ప్రతివాదుల చేత విభేదించబడలేదు. అందువలన, ప్రస్తుత పిటిషన్ నందు, పిటిషనర్ యొక్క ప్రార్థన, కొన్ని షరతులకు లోబడి, మన్నించుటకు అర్హత కలిగి వున్నదని, ఈ న్యాయస్థానము యొక్క అభిప్రాయము.

9. పైన చూపబడిన కారణముల దృష్ట్యా, ఈ దరఖాస్తు పాక్షికంగా అనుమతించబడినది. పిటిషనర్ తరపున అనుసంధానము చేయబడిన బొగ్గులో వ్యర్థములను తొలగించే టెక్నాలజి ద్వారా మరియు ఇతర వినియోగదారుల సూచనలు/అభ్యర్ధనల మేరకు బొగ్గు రవాణా చేయుటకు పరిమితులు/అప్పగింత ఉత్తరువులు జారీ చేయుటకై దక్షిణ తూర్పు బొగ్గు ఫీల్డ్ లిమిటెడ్ (SECL) బొగ్గు సరఫరా మొదలుపెట్టవలసినదిగా ఆదేశములు జారీచేయడమైనది. ఇట్టి మధ్యంతర ఉపశమనము మంజూరు చేయుట, బిలాస్పూర్ నందు గల ఛత్తీస్గర్ ఉన్నత న్యాయస్తానము నందు విచారణలో వున్న పౌర దావా నెం.1–A/2008 యొక్క ఫలితమున లోబడి వుంటుంది. ఒకవేళ యాజమాన్య హక్కు M/s దక్షిణ తూర్పు కోల్ ఫీల్డ్ లిమిటెడ్ కు అనుకూలముగా తీర్మానించబడినట్లయితే, ఆ కంపనీకి భూమిని దరఖాస్తుదారుడు–కంపెనీకి కౌలుకు ఇచ్చుట లేదా చట్ట ప్రకారము అట్టి భూమికి సంబంధించి ఇతర చర్యలు తీసుకొనుటకు స్వతంత్రమున్నది. పైన ఉదహరించబడిన వివరణ/పరిశీలనకు లోబడి, న్యాయపాలన సూత్రము సంపూర్ణము చేయబడినది. ఖర్చుల గురుంచి ఎలాంటి ఉత్తరువులు లేవు.

దరఖాస్తు పాక్షికంగా అనుమంతించబడింది.

అనువదించబడిన ఆంగ్ల పుటలు: 9

సంబంధిత అనువాద తెలుగు పుటలు: 18

అనువాదకుడు: BVS